గద్దర్ సంస్మరణ సభను విజయవంతం చేయాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 21: తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ప్రజలను చైతన్యవంతులను చేసిన మహాగాయకుడు ప్రజాకవి గద్దర్ అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కొనియాడారు. ఆదివారం ఆదిలాబాద్‌లో నిర్వహించే గద్దర్ సంస్మరణ సభ పోస్టర్‌ను శనివారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ విడుదల చేశారు. గద్దర్‌తో పాటు సియసత్ పేపర్ ఎడిటర్ సంస్మరణ సభను నిర్వహించనున్నందున ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంస్మరణ సభ నిర్వాహకులు సొగాల సుదర్శన్, చిక్కాల దత్తు, అర్ఫాత్ ఖాన్ పాల్గొన్నారు.

పట్టణ సెక్టార్ మహాసభ

ఎదులాపురం, సెప్టెంబర్ 21 : నవంబర్ 8, 9వ తేదీల్లో జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో పట్టణ సెక్టర్ మహాసభ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. కార్యక్రమంలో నాయకులు బండి దత్తాత్రి, మంజుల, లింగన్న, ఆశన్న పాల్గొన్నారు.

క్రియేటివిటీపై డిబేట్

ఎదులాపురం, సెప్టెంబర్ 21 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో శనివారం ఆంగ్ల, తెలుగు విభాగం, ఐక్యూఏసీ, ఐటీడీఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో క్రియేటివిటీపై డిబేట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అతిఖ్‌బేగం, అభిజిత్, సంతోషిని, భువన, రేఖ, సురేశ్, నరేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాల సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

జైనథ్, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలో గ్రామ మాల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని శనివారం మాల సంక్షేమ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జైనథ్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా అయితే సాయి, గౌరవాధ్యక్షులుగా కే భూమన్న, మేసు లింగన్న, ఉపాధ్యక్షులుగా కొప్పుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కునుమల శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా గోద్దె రాకేశ్, కోశాధికారిగా మెరుగు భూమన్న, నిమ్మల లచ్చన్న, సలహాదారులుగా గుజ్జ రమేశ్, గణేశ్, మల్లెపల్లి అడెల్లు, కోల లింగన్న, దాసరి అశోక్, కునుమల సురేందర్, కొప్పుల చిన్న బాపు, దానిపెల్లి సురేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

తాంసి, సెప్టెంబర్ 21 : విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచి మెరుగైన విద్యను అందించాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి రవీందర్ అధ్యాపకులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులు హాజరు శాతం, పలు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఉదయ్ భాస్కర్, అధ్యాపకులు శ్రీనివాస్, సంతోషి, దేవేందర్, మేరీ, స్వర్ణ, దేవిక ఉన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Khanapur Branch, Dist.Nirmal** agreed to accord Loan to **Thogiti Jagan S/o Thogiti Laxmi Narsaiah,** Age 42, Occ: Business, R/o H.No.7-43, Maskapur (V), Khanapur (M), Nirmal (Dist.) mortgage of the schedule referred property. of Thogiti Sunanda (Co-Borrower / Property holder) The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Open Plot No.17 comprised under Sy.No. 295/A **admeasuring 1775.00 Sq.Fts equal to 197.22 Sq. Yds or say 164.89 Sq.Mtrs** situated at Maskapur (V), Khanapur (M), Nirmal District, within the limits of Gram Panchayat Maskapur, under the Jurisdiction of Regn. Sub Dist. Khanapur, Regn. Dist. Adilabad.

Bounded as East: Plot No.16, **West:** 20' fts wide road, **North:** Plot No.18, **South:** Land of Balgam Rajanna

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:98480 94409

ఎదులాపురం: కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



బోథ్: నివాళులర్పిస్తున్న నాయకులు

కుభీర్: నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు

కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి మరువలేనిది

ఎదులాపురం/బోథ్/నిర్మల్‌అర్బన్/కుంటాల/కుభీర్/ సెప్టెంబర్ 21 : తెలంగాణ రాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి మరువలేనిదని పలువురు నాయకులు, వక్తలు అన్నారు. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్‌లో ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీసీ సంఘం అధ్యక్షుడు చిక్కాల దత్తు, పద్మశాలీ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ (పోపా)జిల్లా అధ్యక్షుడు బేత రమేశ్, తాలూకా అధ్యక్షుడు బొమ్మ కంటి రమేశ్, జిల్లా కన్వీనర్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కామన్ విఠల్, ఉపాధ్యక్షుడు శంకరయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పద్మావర్ రాకేశ్, సంఘం, బీజేపీ నాయకులు, బోథ్, ధన్నూర్(బీ)లో పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు ఆసాల సదాశివ్, పట్టణాధ్యక్షులు మెరుగు భోజన్న, సామల సంతోష్, ప్రధాన కార్యదర్శి మాసం అనిల్‌కుమార్, గౌరవాధ్యక్షుడు గంగుల మల్లేశ్, సభ్యులు, మైనార్టీ నాయకులు, నిర్మల్‌లో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పద్మశాలీ సంఘ సభ్యులు, బీసీ సంఘ నేతలు, యువజన సంఘాల సభ్యులు, కుంటాల మండలం కల్లూర్‌లో ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్, పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు గుద్దెటి గంగాధర్, కోశాధికారి సాయిరాం, అందే శివ కుమార్, భోజన్న, కుభీర్‌లో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు చిలుక గజేందర్, ఉపాధ్యక్షుడు సాప పండరి, గణేశ్, లక్ష్మణ్, నరేశ్, వాసుదేవ్, పోతన్న, ఖానాపూర్‌లో పద్మశాలీ సంఘం నాయకులు ఎనుగందుల నారాయణ, నడిమట్ల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

డీజే వాహనాలపై కేసు

సారంగాపూర్, సెప్టెంబర్ 21: జామ్ గ్రామంలో పరిమితికి మించి డీజే సౌండ్ బాక్సులు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించిన ఐదు డీజే వాహనాలపై కేసులు నమోదు చేశామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. గ్రామాల్లో డీజే సౌండ్ బాక్స్‌లు పెట్టడం మూలంగా వృద్ధులు, చిన్నపిల్లలకు అధిక శబ్దాల మూలంగా గుండె సంబంధిత వ్యాధులు కలిగిన వారికి ప్రాణహాని ఉంటుందన్నారు. పోలీస్ వారు అనుమతించిన పరిమితి సూచనలు పాటించి ఊరేగింపులో పోలీస్ వారికి సహకరించాలన్నారు. ఎవరైన నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యుత్ షాక్‌తో 12 గొర్రెలు మృతి

దిలావర్‌పూర్, సెప్టెంబర్ 21 : దిలావర్‌పూర్ మండలం కాల్వ గ్రామంలో కుర్మె రాజన్నకు చెందిన 12 గొర్రెలు గ్రామ పరిసర ప్రాంతంలోని వాగులో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాయి. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం రాజన్న గొర్రెల మందను గ్రామ పరిసర ప్రాంతంలోనికి మేతకు తీసుకెళ్లగా మధ్యాహ్నం సమయంలో తాగునీరు కోసం వాగులోకి వెళ్లాయి. గొర్రెల మందలో నుంచి 12 గొర్రెలకు విద్యుత్ షాక్ వచ్చి మృతి చెందాయి. మృతి చెందిన గొర్రెలు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయని బాధితుడు తెలిపినాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వీటి విలువ దాదాపుగా రూ.లక్ష వరకు ఉంటుందని తెలిపాడు.



ఎదులాపునం : ఆందోళన చేస్తున్న తుడందెబ్బ, ఆదివాసీ సంఘాల నాయకులు

బంద్ ప్రశాంతం

నమస్తే నెట్‌వర్క్, సెప్టెంబర్ 21 :జైనూర్‌లో జరిగిన ఘటనను నిరసిస్తూ తుడుందెబ్బ, ఆదివాసీ సంఘాలు ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. వర్తక, వాణిజ్య, కూరగాయల మార్కెట్, హోటళ్లు బంద్‌కు మద్దతు పలికారు. శనివారం ఉదయం ఆదిలాబాద్. ఉట్నూర్‌లో ఆదివాసీ నాయకులు, ఆదివాసులు బస్టాండ్ చేరుకొని బస్సులు బయటకు రాకుండా బైఠాయించారు. ఇంద్రవెల్లిలోని అంబేద్కర్ చౌక్‌లో తుడుందెబ్బ నాయకులు నిరసన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇచ్చోడలో సీఐ ఆధ్వర్యంలో పోలీసులు కవాత్ నిర్వహించారు.

ఘనంగా రుషి పంచమి ఉత్సవాలు

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 21: ఏమాయి కుంట గ్రామంలోని కాళుబాబా ఆలయ అవరణలో సురేశ్ మహారాజ్ ఆధ్వర్యంలో రుషి పంచమి ఉత్సవాలను మధురా(లబాన్) సమాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రుషి పంచమి ఉత్సవాలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర నుంచి తరలివచ్చిన మధురా(లబాన్) సమాజ్ కులస్తులు సంప్రదాయ ఆటాపాటలపై యువకులు, మహిళలు వేర్వేరుగా సంప్రదాయ నృత్యాలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వారు కాళుబాబా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సురేశ్ మహారాజ్‌ను దర్శించుకొని ఆశీర్వాదం పొందారు. కులపెద్దలు ఆలయ అవరణలో సంప్రదాయ పచ్చిస్ ఆటను ఆడారు..

విద్యార్థిపై దాడి

- మద్యం, పురుగుల మందు తాగించిన అఘాత్యం చేసిన దుండగులు
- చికిత్స పొందుతూ మృతి

రాథోడ్ జితేందర్(ఫైల్)

కుటుంబ సభ్యులతో మాట్లాడుతూన్న ఆర్డీవో వినోద్ కుమార్, డీఎస్పీ జీవన్ రెడ్డి

ఎదులాపురం, సెప్టెంబర్ 21 : గుర్తు తెలియని దుండగులు విద్యార్థికి బలవంతంగా మద్యంతో పాటు పురుగుల మందు తాగించి మద్యం సీసాలతో దాడి చేయగా చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఆదిలాబాద్‌లో చోటు చేసుకుంది. తోటి స్నేహితుల కథనం ప్రకారం..నార్నూర్ మండలం చోర్‌గావ్ గ్రామానికి చెందిన రాథోడ్ ధన్‌సింగ్-మీరాబాయి దంపతుల మూడో కుమారుడు రాథోడ్ జితేందర్(20) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర పోస్ట్‌మెట్రిక్ వసతి గృహంలో ఉంటూ రిమ్స్‌లో బీఎస్సీ ఓటీటీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం రాత్రి వసతి గృహానికి జితేందర్ స్నేహితుడు రావడంతో ఆయనతో కాసేపు మాట్లాడారు. అనంతరం జితేందర్ వసతి గృహం లోపలికి వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు అక్కడికి వచ్చారు. వసతిగృహం ప్రధాన గేటు వద్ద ఉన్న ఆయనను పిలవడంతో వారి వద్దకు వెళ్లేందుకు నిరాకరించారు. దీంతో బలవంతంగా జితేందర్‌ను నలుగురు వ్యక్తులు పట్టుకొని వసతిగృహం ఎదురుగా నిర్మాణంలో ఉన్న భవనంపైకి తీసుకెళ్లారు. మద్యం తాగించి మద్యం సీసాతో జితేందర్‌పై దాడి చేశారు. అలాగే పురుగుల మందు తాగించారు. జరిగిన సంఘటనను జితేందర్ ఫోన్ ద్వారా ఆయన బంధువు నగేశ్‌కు తెలిపారు. అక్కడికి చేరుకొని ఆయనను చికిత్స నిమిత్తం కోసం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ దవాఖానకు రెఫర్‌చేశారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ మధ్యాహ్నం 3 గంటలకు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు, మూడు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు మావల ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. ఈ విషయంలో డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఆదిలాబాద్ రూరల్ సీఐ ఫణిందర్, మావల ఎస్ఐ విష్ణువర్ధన్ సంఘటన స్థలానికి చేరుకున్నాడు. జరిగిన సంఘటనపై తోటి విద్యార్థులను అడిగి ఆరా తీశారు.

ఆందోళనకు దిగిన కుటుంబీకులు, విద్యార్థి సంఘాల నాయకులు

తమ కుమారుడిని నార్నూర్ మండలం చోర్‌గావ్ గ్రామానికి చెందిన వారు మద్యం, పురుగుల మందు తాగించి హత్యచేసి చంపేశారని కుటుంబీకులు ప్రైవేట్ దవాఖాన ఎదుట, బస్టాండ్ సమీపంలోని పాత జాతీయ రహదారిపై 6 గంటల వరకు బైఠాయించారు.గత నెలలో తీజ్ పండుగ సమయంలో అక్కడ కొంతమందితో గొడవ జరిగింది. అ గొడవ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. అదే మనుసులో ఉంచుకొని జితేందర్‌ను చంపేశారని ఆరోపించారు. ఆర్డీవో వినోద్‌కుమార్, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఏటీడీవో నిహారిక, సీఐలు వచ్చి వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. వారి కుటుంబ సభ్యులతో కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు సమాచారం. అయితే మృత దేహాన్ని రిమ్స్ మార్చురికి తరలించారు.

బ్యాంకు ఖాతా లేని వారికి జీరో అకౌంట్లు

బేల, సెప్టెంబర్ 21: మండలంలో ఖాతా లేని వారు జీరో అకౌంట్ తీసుకోవాలని ఎస్‌బీఐ మేనేజర్ అశోక్ అన్నారు. సాంగిడి గ్రామంలో ఇప్పటి వరకు బ్యాంకు ఖాతాలు లేనివారికి శనివారం బేల మండలంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో జీరో ఖాతాలను తీయించారు. సుమారు 100 మందికిపైగా జీరో ఖాతాలు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అశోక్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ సామా రూపేశ్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది , యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 21 : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వారిని ప్రోత్సహించాలని డీఈవో ప్రణీత అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని మహాలక్ష్మీవాడలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. విద్యార్థులకు సెల్‌ఫోన్లను దూరం చేయాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలో బోధించిన విషయాలను చదువుతున్నారా లేదా అని తల్లిదండ్రులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సెక్టార్ల ఆఫీసర్ సుజాతఖాన్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు రవీందర్, చంద్రశేఖర్, భగవాన్, సతీశ్, హరిచరణ్ పాల్గొన్నారు

భంతే బుద్ధ ఘోష్‌కి ఘన స్వాగతం

ఎదులాపురం, సెప్టెంబర్ 21 : బీహార్ రాష్ట్రం పట్నాలో మహాబోధి బుద్ధ విహార్ విముక్తి ఉద్యమంలో పాల్గొని అదిలాబాద్‌కు చేరుకున్న భంతే బుద్ధ ఘోష్‌కి శనివారం సమతా సైనిక్ దళ్ జిల్లా సభ్యులు ఘన స్వాగతం పలికారు. స్వాగతం కలికిన వారిలో రాజ్యసభ సహ సంఘటకుడు మార్షల్ షీలా నంద్‌కాంబ్లే, తెలంగాణ రాజ్య ప్రచారకుడు మార్షల్ విశ్వభూషణ్‌వాగ్మారే, జిల్లా సంఘటకుడు రామకాంత్, జైపాల్, రవి జాబాడే, కిశోర్ ఉన్నారు.

ఫోన్ల విద్యార్థులు దూరంగా ఉండాలి

ఇచ్చోడ(సిరికొండ), సెప్టెంబర్ 21: ఫోన్, టీవీలకు విద్యార్థులను తల్లిదండ్రులు దూరంగా ఉంచాలని కాంప్లెక్స్ హెచ్ఎం సునీల్ సూచించారు. శనివారం సిరికొండలోని ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇచ్చిన హోంవర్క్‌ను తల్లిదండ్రులు దగ్గరుండి చేయించాలన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, చంద్రకాంత్, సత్యనారాయణ, సంతోష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

తలమడుగు, సెప్టెంబర్ 21: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో నలుగురు స్టాఫ్ నర్సులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది ఉన్నప్పటికీ దవాఖానలో ప్రసవాల సంఖ్య ఎందుకు పెరగడం లేదని మండిపడ్డారు.పీహెచ్‌సీపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తీరు మారడం లేదన్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట ఎంపీడీవో చంద్రశేఖర్, వైద్య సిబ్బంది శైలజ, సత్యశీల, సూపర్‌వైజర్లు ఉన్నారు.

ఆటో బోల్తా పడి బాలుడి మృతి

బైంసాటౌన్, సెప్టెంబర్ 21 : భైంసా మండలం మాంజ్రి గ్రామ సమీపంలో శనివారం రాత్రి ఆటో అదుపు తప్పి బోల్తా పడడంతో ఒకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్లితే.. భైంసా పట్టణం కిసాన్ గల్లీకి చెందిన నందగిరి సాయినాథ కుంటుంబంతో ఆటోలో తానూర్‌లో బంధువుల ఇంటికి వెళ్తున్నారు. రాత్రి భారీ వర్షం కురవడంతో వారు ప్రయాణిస్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న వారిలో సాయినాథ పెద్ద కుమారుడు వశికర్(డిన్ను)(11) తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వేరే వాహనంలో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లెక్చరర్ల సంఘం కార్యవర్గం ఎన్నిక

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 21: ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం నిర్మల్ జిల్లా కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రవి కిరణ్, ఉపాధ్యక్షుడిగా ఆనందం, ప్రధాన కార్యదర్శిగా మురళీ, కోశాధికారిగా నవీన్, సంయుక్త కార్యదర్శిగా విష్ణు వర్ధన్, స్టేట్ కౌన్సిలర్‌గా సత్యపాల్ రెడ్డి, బలరాం, సందీప్ కులకర్ణి, మహిళా కార్యదర్శిగా విజయలక్ష్మి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా తుకారాం, ప్రిన్సిపాల్ సుదర్శన్ వ్యవహరించారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

కాలువలకు సాత్నాల ప్రాజెక్టు నీరు విడుదల

జైనథ్, సెప్టెంబర్ 21 : రైతుల కోరిక మేరకు సాత్నాల ప్రాజెక్టు నుంచి ఎడమ, కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేశామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం మండలంలోని సాత్నాల ప్రాజెక్టు నుంచి రైతులు, అధికారులు, నాయకులతో కలిసి నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో సాత్నాల ప్రాజెక్టు ఈఈ రాథోడ్ విఠల్, డీఈ శ్రీనివాస్, ఏఈ మారుతి, బీజేపీ మండలాధ్యక్షుడు కట్కం రాందాస్, నాయకులు ఆదినాథ్, దయాకర్, రమేశ్, సుభాష్, సంతోష్, ముకుంద్‌రావ్, అశోక్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తాం

ఎదులాపురం, సెప్టెంబర్ 21 : ఆదిలాబాద్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని కేఆర్‌కే కాలనీలో అమృత్ పథకం కింద మంజూరైన రూ.16 లక్షలతో మంచినీటి ట్యాంకు నిర్మాణానికి ఎంపీ నగేశ్‌తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అమద్, ఈఈ గంగాధర్, నాయకులు అశోక్ రెడ్డి, సాయి, రాము, స్వప్న, సురేఖ, రాజు, నాందేవ్, మున్న, స్వప్నిల్ పాల్గొన్నారు.

రుషిపంచమి వేడుకల్లో ఎమ్మెల్యే

బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 21 : బజార్‌హత్నూర్ మండలం మంజారంతండా గ్రామంలో శనివారం మధుర కులస్తులు రుషిపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై గ్రామంలోని జ్వాలముఖి, కాలుబాబా ఆలయంలో గ్రామపెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు చేసి దీపదూప నైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమంలో ఆలయా మహారాజ్‌లు దర్యావ్‌సింగ్, ప్రేమ్‌సింగ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజారాం, నాయకులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండల కార్యవర్గం

భైంసాటౌన్, సెప్టెంబర్ 21: భైంసాలోని పీఆర్టీయూ కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షుడు టీ నరేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి రమణ రావు ఆధ్వర్యంలో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడిగా దస్తగిరి ఖాన్, ఉపాధ్యక్షుడిగా బాబురావు, మహిళా ఉపాధ్యక్షురాలుగా అపర్ణ, కార్యదర్శిగా ముత్తన్న, మహిళా కార్యదర్శిగా శైలజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకుల నిర్మాణానికి స్థలం పరిశీలన

ఖానాపూర్, సెప్టెంబర్ 21 : ఖానాపూర్ ప్రాంత ప్రజలకు తాగునీరు అందించేందుకు వాటర్ ట్యాంకు నిర్మాణానికి వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం అధికారులు స్థలాన్ని పరిశీలించారు. అమృత్-2 పథకం ద్వారా మార్కెట్ యార్డు, కుమ్రం భీం చౌరస్తాలోని డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణానికి రూ. 22.50 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, డీఈఎం పద్మావతి, డీఎంవో శ్రీనివాస్, ఎంసీ కార్యదర్శి అజాంఅలీ పాల్గొన్నారు.

భారీ వర్షం

కడెం, ఖానాపూర్ సెప్టెంబర్ 21: కడెం,ఖానాపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. రోడ్లు, పంటపొలాలు జలమయమయ్యాయి. కడెం ప్రాజెక్టులోకి 741 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుంది.

పాముకాటుతో ఒకరి మృతి

జైనథ్, సెప్టెంబర్ 21: బాలాపూర్ గ్రామానికి చెందిన ఇరవేణి రవీందర్ (36) పాముకాటుతో మృతి చెందినట్లు ఎస్ఐ పురుషోత్తం తెలిపారు. రవీందర్ ఇంట్లో కింద నిద్రపోతున్న క్రమంలో పాము ఇంట్లో చొరబడి తెల్లవారు 4 గంటల ప్రాంతంలో అతని కుడివైపు ఛాతీపై కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు 108 ద్వారా చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలిం చారు. చికిత్స పొందుతూ ఉదయం 10 గంటలకు మృతి చెందాడు. మృతుని తమ్ముడు రామన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీ.. వివాహిత మృతి

రుతుజ(ఫైల్)

ఎదులాపురం, సెప్టెంబర్ 21: ఆదిలాబాద్‌లోని తిర్పెల్లిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, బంధువుల వివరాల ప్రకారం.. తలమడుగు మండలం ఖోడద్ గ్రామానికి చెందిన ఎల్మ రాకేశ్ రెడ్డి, రుతుజరెడ్డి ద్వారకానగర్‌లో నివాస ముంటున్నారు. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. శనివారం రాత్రి ఆదిలాబాద్ నుంచి జైనథ్ మండలం దీపాయిగూడ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో తిర్పెల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం వీరి వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో రుతుజ (30) తలకు తీవ్ర గాయాలై మృతి చెందింది. ఆమె భర్త రాకేశ్ రెడ్డికి, వారితో పాటు బైక్‌పై ఉన్న కూతురు (ఏడాదిన్నర వయస్సు గల) టియారాకు స్వల్ప గాయాలయ్యాయి. మృతురాలికి నాలున్నర ఏళ్ల కూతురు అరుణ్య ఉంది. ఈ మేరకు టుటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జ్వరాలన్నీ డెంగ్యూ కావు

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్, 21: జ్వరాలన్నీ డెంగ్యూ కావని వాతావరణంలో మార్పుల వల్ల వైరల్ జ్వరాలు వస్తున్నట్లు నిర్మల్ జిల్లా వైద్యాధికారి రాజేందర్ అన్నారు. భైంసాలోని ఏపీ నగర్‌కు చెందిన ప్రీతి అనే విద్యార్థి ఇతర అనారోగ్య కారణాల వల్ల మృతి చెందిందన్నారు. రక్త పరీక్ష నివేదిక ఆధారంగా ఆమెకు 1,56,000 ప్లేట్లేట్లు రక్తంలో ఉన్నాయని ఆమెకు డెంగ్యూ నిర్ధారణ కొరకు చేసే ఎలిసా టెస్ట్ నిర్వహించలేదని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జైనథ్, సెప్టెంబర్ 21: మేడిగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఉప సర్పంచ్ క్యాతం పోతారెడ్డి ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటు